TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 115 | ఆదివారం 30 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## తలక్రిందులుగా తపస్సు చేసినా..

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ
- 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు
- రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు
- సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నాం
- ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చు
- పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




2 లో..

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు.



### మధ్య ఆసియాపై భారత్ ఫోకస్..

## మోదీ కీలక పర్యటన

మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ.. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి.

2



### నేపాల్ వరదల్లో ఇన్ఫోసిస్

## ఉన్నతాధికారి గోపిశెట్టి ఆచూకీ గల్లంతు

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది.కాగా.. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి.

2



### సీఎం విజయ్ ఆకస్మిక తనిఖీ..

## జైలులో ఖైదీలతో నేరుగా మాట్లాడి..

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ శుక్రవారం చెన్నై సమీపంలోని పుఝల్ సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైలు సదుపాయాలు, ఖైదీలకు అందుతున్న వైద్యం, ఆహారం, విద్య, వృత్తి శిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు. పుఝల్ సెంట్రల్ ప్రిజన్-1లోని పలు విభాగాలను సీఎం విజయ్ పరిశీలించారు.

### సీజనల్ వ్యాధులను

## తేలికగా తీసుకోవద్దు



2

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. నమోదు అయినట్లు తెలిపారు.



### అది అంటరానితనానికి

## మరో రూపం.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ ఆగ్రహం..

వార్త 2లో

### పార్టీ నేతలతో టీబీజేపీ చీఫ్

## రాంచందర్ రావు భేటీ.. కీలక అంశాలపై చర్చ



2

తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు(శనివారం) రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది.

### తెలంగాణ క్యాబినెట్‌ను

## పునర్వ్యవస్థీకరించాలి

2



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు.

2



### ప్రోటోకాల్ ఉల్లంఘన..

## అధికారులపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సీరియస్

2




## హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక సమస్యపై అధికారుల వివరణ

# మధ్య ఆసియాపై భారత్ ఫోకస్.. మోదీ కీలక పర్యటన

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ.. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానం, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నేతలు సమీక్షించనున్నారు. భారత్ 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్థాన్ 'ఉజ్బెకిస్థాన్-2030' అభివృద్ధి లక్ష్యాల మధ్య సహకారానికి ఉన్న అవకాశాలపైనా చర్చించనున్నారు. కాగా.. మధ్య ఆసియాలో భారత్‌కు ఉజ్బెకిస్థాన్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. వాణిజ్యం, ఇంధనం, ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం, రసాయనాలు, యంత్ర పరికరాలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకాన్ని, మహాత్మా గాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. ఆ తర్వాత కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1న జరిగే ఎస్‌సీఓ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు అంశాలను భారత్ కీలకంగా ప్రస్తావించనున్నారు. ఈ ఏడాది 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ఎస్‌సీఓలో.. భారత్ 2017 నుంచి పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. ఈ సదస్సు సందర్భంగా పలు దేశాధ్యక్షులతో ద్వైపాక్షిక భేటీలూ జరిగే అవకాశముంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ సమావేశం కూడా ఖరారైనట్లు సమాచారం.

# నేపాల్ వరదల్లో ఇన్ఫోసిస్ ఉన్నతాధికారి గోపిశెట్టి ఆచూకీ గల్లంతు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా.. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ(వీజూూ) తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారంది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

# సీఎం విజయ్ ఆకస్మిక తనిఖీ.. జైలులో ఖైదీలతో నేరుగా మాట్లాడి..

ఇంటర్నెట్ డెస్క్:

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ శుక్రవారం చెన్నై సమీపంలోని పుఝల్ సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైలు సదుపాయాలు, ఖైదీలకు అందుతున్న వైద్యం, ఆహారం, విద్య, వృత్తి శిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు. పుఝల్ సెంట్రల్ ప్రిజన్-1లోని పలు విభాగాలను సీఎం విజయ్ పరిశీలించారు. క్వారంటైన్ ప్రాంతం, సందర్శకుల హాల్, జైలు ఆసుపత్రి, డ్రగ్ డీ-అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, మహాత్మా గాంధీ కమ్యూనిటీ కాలేజీ తరగతి గదులు, లైబ్రరీ, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. హై-సెక్యూరిటీ బ్లాక్, ఉరిశిక్ష అమలు చేసే ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఖైదీలతో సీఎం విజయ్ నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఖైదీలకు కేవలం శిక్ష విధించడం కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ ద్వారా పునరావాసానికి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు జైలులో పుస్తకాల లభ్యతను కూడా పెంచాలని సీఎం సూచించారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఖైదీల ఆసక్తులకు అనుగుణంగా వివిధ కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పుఝల్ జైలులోని వృత్తి శిక్షణ కేంద్రాన్ని కూడా విజయ్ పరిశీలించారు. ఖైదీలు తయారు చేసిన ఇనుప ర్యాకులు, పేపర్ కవర్లు, ఆఫీస్ ఫైల్ బోర్డులతో పాటు హ్యాండ్లూమ్, టైలరింగ్ విభాగాల్లో తయారవుతున్న వస్తువులను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కూడా తనిఖీ చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో ప్రభుత్వ చిన్నారుల ఆసుపత్రిని, అనంతరం దళిత విద్యార్థుల ప్రభుత్వ హాస్టల్‌ను కూడా ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

## అది అంటరానితనానికి మరో రూపం.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ ఆగ్రహం..

ఇంటర్‌నెట్ డెస్క్: ఉత్తరాఖండ్ 'శుద్ధీకరణ' ఘటనను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. భారతీయ జనతాపార్టీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో అస్పృశ్యతను చట్టబద్ధంగా నిషేధించారని, మల్లికార్జున ఖర్గే దళితుడనే కారణంతో ఇలా మైదానాన్ని శుద్ధి చేయడం ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని రాహుల్ పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..'శుద్ధీకరణ' సమాజంలో ఇంకా బతికే ఉన్న అంటరానితనానికి మరో పేరని ఆయన వ్యాఖ్యానించారు. శుద్ధీకరణ పూజను నిర్వహించిన వారిపై, దీనికి మద్దతు ఇచ్చిన ఉత్తరాఖండ్ స్థానిక బీజేపీ నేతలపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులు సమాజంలో ఎదగడం, గౌరవంగా బతకడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదని, ఈ ఘటన వారి కులవివక్ష భావజాలాన్ని స్పష్టం చేస్తోందని మండిపడ్డారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

ఆగస్టు 8వ తేదీన హల్ద్వానీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఖర్గే ర్యాలీ ముగిసిన రెండు రోజుల తర్వాత 'శ్రీరామ్ సేన' అనే స్థానిక సంస్థ ఆ మైదానంలో గంగాజలం చల్లి, హవనం (పూజ) నిర్వహించి మైదానాన్ని 'శుద్ధి' చేసింది. దీంతో వివాదం మొదలైంది.

# తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ

63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నాం

ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చు

పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్యాపేట, అన్వేషనేత్రం ప్రతినిధి



ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు: మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# పార్టీ నేతలతో టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు భేటీ.. కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్,

తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేసీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు(శనివారం) రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

### పాయల్ శంకర్ 'రైతు యాత్ర'

మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.



# తెలంగాణ క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలి

శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఎని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్ధిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘన.. అధికారులపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సీరియస్

హైదరాబాద్,

ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(శనివారం) బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఖైరతాబాద్ గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని లక్కీ డ్రా ద్వారా లబ్ధిదాలను ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే రాకముందే అధికారులు లక్కీ డ్రాను ప్రారంభించారు. దీనిపై దానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వచ్చేలోపే గృహలక్ష్మి లక్కీ డ్రా ప్రారంభించడంపై దానం నాగేందర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారని అధికారులపై సీరియస్ అయ్యారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన దానం నాగేందర్.. కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు. కాగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఫ్లాట్ల లక్కీ డ్రా హైదరాబాద్ క్యూర్ పరిధిలో కొనసాగుతోంది. కోర్ అర్బన్ ప్రాంతంలోని తొలి విడతలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక సమస్యపై అధికారుల వివరణ

హైదరాబాద్,


హైదరాబాద్ మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో ఎల్అండ్‌టీ మెట్రో అధికారులు స్పందించారు. మెట్రో రైలు సేవల్లో ఎలాంటి సాంకేతిక లోపం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం నగరంలో మెట్రో రైలు సేవలు సాఫీగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలోని మెట్రో స్టేషన్లలోనూ ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేవని చెప్పుకొచ్చారు. ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెట్రో సేవలు సాఫీగానే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు ఆలస్యంగా ఓపెన్ అయ్యాయని అధికారులు తెలిపారు. స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ కారణంగానే గేట్లు తెరవడంలో కొంత ఆలస్యం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ఎల్బీనగర్ సహా హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో సేవలు సాధారణ స్థితిలో కొనసాగుతున్నాయని ఎల్అండ్‌టీ మెట్రో అధికారులు వెల్లడించారు.

అన్వేషనేత్రం

# "ప్యారాషూట్ నాయకులు" అనే విమర్శలు మానండి.. ముందు మీ రాజకీయ చరిత్రను ప్రజల ముందు పెట్టండి

బీఆర్ఎస్ నాయకులకు కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ సవాల్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ గారిని "ప్యారాషూట్ నాయకుడు" అంటూ విమర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ముందుగా ఆత్మవిమర్శ చేసుకోవాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ అన్నారు.ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తి ఎక్కడ పుట్టాడు అనేది కాకుండా, ప్రజల కోసం ఏమి చేశాడు? ప్రజల సమస్యలపై ఎంతగా పోరాడాడు? ప్రజలకు ఎంత అందుబాటులో ఉన్నాడు? అనేదే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో ఒక వ్యక్తి తాను పుట్టిన నియోజకవర్గంలోనే రాజకీయంగా పోటీ చేయాలని ఎక్కడా లేదని గుర్తు చేశారు."ప్యారాషూట్ నాయకుడు అంటే ఎవరు?" అనే ప్రశ్నకు ముందుగా బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని గాదె శివ డిమాండ్ చేశారు.కేసీఆర్ కుటుంబ రాజకీయ ప్రయాణం, కేటీఆర్ రాజకీయ ప్రవేశం, అలాగే కూకట్‌పల్లి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నేపథ్యాలను కూడా ప్రజల ముందు చర్చకు తీసుకురావాలని అన్నారు."మీ నాయకుల రాజకీయ నేపథ్యాలను ఒకలా, ఇతర పార్టీల నాయకుల నేపథ్యాలను మరోలా చూడటం ఏ రాజకీయ న్యాయం?" అని ప్రశ్నించారు.దీ=నా కేసీఆర్ గారి గారి కుటుంబ ప్రయాణం గురించి మాట్లాడండి.బీహార్ వాళ్ళ కదా ?? పారాషూట్ నాయకుడు అందమా? కేటీఆర్ గారి విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది జరిగింది , రాజకీయ ప్రవేశం ఎట్లా జరిగింది టీడీపీ సపోర్ట్ తో కాదా? పారాషూట్ నాయకుడు అందమా? కూకట్పల్లి రాజకీయం మొత్తం తన చేతిలో నడుపుతున్నానని చెప్పుకుంటున్న కోఆర్డినెటర్ సతీష్ అరోరా గారి నేపథ్యం గురించి మాట్లాడండి. ఆంధ్రా కాదా? పారాషూట్ నాయకుడు అందమా?అని ప్రశ్నించారుబండి రమేష్ గారిని "ప్యారాషూట్ నాయకుడు" అని విమర్శించే ముందు ఆయన కూకట్‌పల్లి ప్రజల కోసం చేసిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు, అందుబాటులో ఉన్న తీరు గురించి మాట్లాడాలని సూచించారు.



బహిరంగ చర్చకు సిద్ధమా?

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారిని బహిరంగ చర్చకు రావాలని బండి రమేష్ గారు సవాల్ చేస్తున్న నేపథ్యంలో, ఆ సవాల్‌ను స్వీకరించి మీడియా మిత్రుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని గాదె శివ కోరారు."గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి ఏం జరిగింది? ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు? ప్రజలకు ఏం చేశారు? ఇప్పటి వరకు ఏం జరిగింది? ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? ప్రజలకు ఎవరు అండగా నిలుస్తున్నారు?" వంటి ప్రతి అంశంపై ఆధారాలతో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయం కాదని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ప్రజాసేవ కాదని అన్నారు.

"రాజకీయాలు మాట్లాడండి.. వాస్తవాలు మాట్లాడండి. ఆరోపణలు కాదు --- ఆధారాలు కావాలి. మాటలు కాదు --- చేసిన పనుల లెక్క కావాలి. వ్యక్తిగత విమర్శలు కాదు --- ప్రజా సమస్యలపై చర్చ కావాలి." అని గాదె శివ స్పష్టం చేశారు.

బహిరంగ చర్చకు వస్తే గత పాలనలో జరిగిన విషయాలు, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, కూకట్‌పల్లి అభివృద్ధి, ప్రజా సమస్యలపై పూర్తి ఆధారాలతో మాట్లాడుదామని ఆయన అన్నారు."ఎందుకు భయపడుతున్నారు? రండి.. మీడియా ముందు బహిరంగ చర్చ పెట్టండి. వాస్తవాలు ప్రజలే నిర్ణయిస్తారు." అని బీఆర్ఎస్ నాయకులకు గాదె శివ సవాల్ విసిరారు.

--- గాదె శివ

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు




హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న జాతీయ క్రీడా దినోత్సవం... సందర్భంగా.. మేజర్ ధ్యాన్‌చంద్ అందించిన సేవలు, ఆయన ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకుని, తమలోని ప్రతిభను వెలికితీసుకుని, నిరంతర కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. క్రీడల్లో రాణిస్తూ దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలి.

అందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు.

మీ... నమిండ్ల లావణ్య

20 వ డివిజన్ సీనియర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు,

మేజర్ ధ్యాన్ చంద్ గారి "జయంతిని జాతీయ క్రీడా దినోత్సవం" గా జరుపుకోవడం మనందరి గర్వకారణం... అందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు

మీ... సిలివేరు అనిల్

యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు




# 70 ఏళ్ల రైతుల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం...

## 1,061 మంది రైతులకు 1,044 ఎకరాల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ:

## ఎమ్మెల్యే మందుల సామేలు





తుంగతుర్తి,ఆగస్టు 29 ( అన్వేషనేత్రం న్యూస్ ):తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటూ, ఏళ్ల తరబడి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ఎదురుచూస్తున్న రైతుల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసింది. తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో దాదాపు 70 ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యకు ప్రభుత్వం చరమగీతం పాడింది. దొరల వద్ద భూములు కొనుగోలు చేసి, దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న 1,061 మంది రైతులకు 1,044 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందజేసింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతుల కన్నీటిని తుడిచిన ఎమ్మెల్యే మందుల సామేలు చొరవ: దాదాపు ఏడు దశాబ్దాలుగా భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ హక్కు పత్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, భూమికి సంబంధించిన ఇతర అవసరాల్లో వారు ఎన్నో సమస్యలను చవిచూశారు. రైతుల ఈ సమస్యను తన సమస్యగా భావించిన ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యను ప్రభుత్వం, మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ రైతులకు న్యాయం జరిగేలా కృషి చేశారు. ఎమ్మెల్యే మందుల సామేలు పట్టుదల, నిరంతర ప్రయత్నాల ఫలితంగానే 1,061 మంది రైతుల చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు చేరాయి. దీంతో దశాబ్దాలుగా భూమిపై హక్కు కోసం ఎదురుచూసిన రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. పాస్ పుస్తకం కాదు.. రైతు ఆత్మగౌరవానికి గుర్తింపు: పట్టాదారు పాస్ పుస్తకం కేవలం ఒక పత్రం మాత్రమే కాదని, అది రైతుకు తన భూమిపై ఉన్న హక్కుకు అధికారిక గుర్తింపు అని రైతులు పేర్కొన్నారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూమిపై చట్టబద్ధమైన హక్కు కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఆ హక్కును అందించడం వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించిందన్నారు. హామీలు ఇవ్వడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చి రైతుల చేతుల్లో హక్కు పత్రాలు పెట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని రైతులు పేర్కొన్నారు. రైతుల హృదయాల్లో నిలిచిన మందుల సామేలు: తమ భూ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే మందుల సామేలు చేసిన కృషికి రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి తమ భూమిపై హక్కు కోసం ఎదురుచూశామని, తమ బాధను అర్థం చేసుకుని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యకు ముగింపు పలికి, రైతుల చేతుల్లో హక్కు పత్రాలు అందించిన ఈ కార్యక్రమం నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# "పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన!"




లితేదీ : 30-08-2026, ఆదివారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గం లో గ్రామాల వారీ పొన్నం ప్రభాకర్ గారి పర్యటన వివరాలు

భీమదేవరపల్లి మండలంలోలి

ఉదయం 08:00గంటలకు

ముత్తారం గ్రామంలో పర్యటిస్తారు..

??ఉదయం 9:30గంటలకు

గొల్లపల్లి గ్రామంలో పర్యటిస్తారు

ఉదయం 11:00గంటలకు

ముస్తాఫాపూర్ గ్రామంలో పర్యటిస్తారు

మధ్యాహ్నం12:30 గంటలకు

వీరభద్ర నగర్ గ్రామంలో పర్యటిస్తారు

మధ్యాహ్నం 03:00 గంటలకు

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పర్యటిస్తారు..లి

సాయంత్రం 5:00 గంటలకు

బోల్లోనిపల్లి గ్రామంలో పర్యటిస్తారు..లి

సమాచార నిమిత్తం

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి గారి కార్యాలయం..




## వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల పరిస్థితి, వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు, ప్రభుత్వ హాస్పిటల్ల సంసిద్ధత, ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, డయేరియా తదితర సీజనల్ వ్యాధుల ప్రస్తుత పరిస్థితి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన కేసులు, జిల్లాల వారీగా పరిస్థితి, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలు, ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల పనితీరు తదితర అంశాలను అధికారులు మంత్రికి వివరించారు.

2026 జనవరి 1 నుంచి ఆగస్టు 27 వరకు రాష్ట్రంలో నమోదైన సీజనల్ వ్యాధుల కేసులను గత ఏడాది ఇదే కాలంతో పోల్చగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, అక్యూట్ డయేరియల్ డిసీజ్, డిసెంట్రీ కేసులు తగ్గినట్లు అధికారులు తెలిపారు. అయితే, టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగినట్లు వివరించారు. కేసులు పెరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. వ్యాధులు ప్రబలిన తర్వాత చికిత్స అందించడం కంటే అవి వ్యాప్తి చెందకుండా ముందుగానే అరికట్టడం ఆరోగ్యశాఖ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. అన్ని జిల్లాల ఆరోగ్య యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పనిచేస్తూ, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

కొన్ని జిల్లాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల కేసులు పెరుగుతున్నందున ఆయా జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పెంచాలని మంత్రి ఆదేశించారు. అధిక ప్రమాద ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లు, నిర్మాణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉన్నతాధికారులు ఆయా జిల్లాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని మంత్రి సూచించారు. సర్వేలో గుర్తించిన ప్రతి జ్వరం కేసును పర్యవేక్షిస్తూ, అవసరమైన వారికి సకాలంలో పరీక్షలు, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి ప్రభుత్వ హాస్పిటల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని, మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు, అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సాధారణ జ్వరం, డెంగ్యూ, మలేరియా లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలతో వచ్చే ప్రతి వ్యక్తికి ఆలస్యం లేకుండా పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు.

ఢిల్లీ, మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా/స్వైన్ ఫ్లూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐఎల్ఐ (ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇల్‌నెస్) కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్‌లో నమోదవుతున్న ఐఎల్ఐ కేసుల వివరాలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, వాటిపై వారానికి ఒకసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించేందుకు రీఏజెంట్స్ సిద్ధంగా ఉన్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పరిస్థితి పూర్తిగా నియంత్రణలోనే ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'డ్రై డే' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, ప్రత్యేక ఫీవర్ సర్వేలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లు, నిర్మాణ ప్రాంతాలు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

మున్సిపల్, పంచాయతీరాజ్, విద్య, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ తదితర శాఖలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి భద్రత, దోమల నియంత్రణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు పూర్తిస్థాయిలో పనిచేస్తూ, ఎక్కడైనా వ్యాధుల క్లస్టర్లు ఏర్పడితే వాటిని వెంటనే గుర్తించి స్పందించి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులు, యాంటీ మలేరియల్ మందులు, లార్విసైడ్లు, ఇన్సెక్టిసైడ్లు, మలేరియా ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు, డెంగ్యూ, చికున్‌గున్యా పరీక్షా కిట్లు తదితర లాజిస్టిక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ హాస్పిటళ్లలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

సీజనల్ కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతి కేసును అత్యంత అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం, దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు. జ్వరం లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ హాస్పిటల్‌ను సంప్రదించి వైద్యుల సలహా మేరకు పరీక్షలు, చికిత్స పొందాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# యువత మెప్పు కోసం మోడీ వ్యూహం



నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీపై నిరసనలు సాగించి కాక్రోచ్ జనతా పార్టీ, జెన్‌జెడ్ యువత ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల ఫలితంగానే చివరకు కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవిని వదులుకోక తప్పలేదు. అలాగే పాఠశాలల్లోని మౌలిక వసతుల కొరతపై కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాన్ని సాగిస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీని ఆదర్శంగా తీసుకుని దేశం లోని యువత రాజకీయాలకు అతీతంగా పాలక వర్గాల లోపభూయిష్ట విధానాలపై కదంతొక్కడం కాషాయనాథులకు మింగుడుపడడం లేదు. ఎలాగైనా యువతకు చేరువకావాలనే ప్రధాన లక్షంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎప్పటికప్పుడు యువతను బుజ్జగించే సూచనలు చేస్తున్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట వేదికపై ప్రసంగిస్తూ యువతను లక్షంగా చేసుకుని ఉచిత కోచింగ్ సెంటర్ల పథకాన్ని ప్రకటించారు. గురువారం (27.8.26) దేశ వ్యాప్తం గా విద్యార్థులు, యువతతో వర్చువల్‌గా సంభాషించారు. జాతీయ క్రీడా దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా యువతను ఆకట్టుకునే 'ఖేలో ఇండియా డైలాగ్' ప్రకటించారు. ఈ పథకంలో ప్రతి జిల్లాలో రెండు కళాశాలల్లో అమలు చేయనున్నారు. క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడల్లో శిక్షణ, కోచింగ్ సౌకర్యాలు, స్పోర్ట్ సైన్స్, ఆధునిక క్రీడా సాంకేతికత, క్రీడల్లో అందరికీ సమాన అవకాశాలు, సమగ్ర భాగస్వామ్యం, స్వచ్ఛంద సేవ, శారీరక దారుఢ్యం, దేశ నిర్మాణంలో యువత పాత్ర తదితర ముఖ్యాంశాలతో కూడిన జాతీయ స్థాయి యువజన కార్యక్రమం. మరో ముఖ్య విషయం 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు జనరేషన్ ఆల్ఫా, జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) యువతను చేరుకోవడానికి ఎన్నికల కమిషన్ తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయనుంది. యువతకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దడం, ఓటరు అవగాహన కార్యక్రమాలకు వారు నాయకత్వం వహించేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్షం. విదేశాంగ విధాన అయోమయం ఇందులో 9 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రధాన లక్షంగా ఉంటారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 4123 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అమలు చేయాలని ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తోంది. ఎన్నికల సంఘం వివరాల ప్రకారం దేశంలో 1826 సంవత్సరాల వయస్సు గలవారు 14.78 కోట్ల వరకు ఉన్నారు. వీరిలో 7.98 కోట్ల మంది పురుషులు కాగా, 6.79 కోట్ల మంది మహిళలు ఉన్నారు. సుమారు 9000 మంది తృతీయ లింగానికి చెందిన వారు. యువతలో ఎన్నికలపై అవగాహన కల్పించడానికి దేశవ్యాప్తంగా సుమారు 50,000 ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ ప్రణాళిక రూపొందించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 10 క్లబ్‌లు ఏర్పాటవుతాయి. అన్ని పాఠశాలల్లోని 912 తరగతుల విద్యార్థులతోపాటు 70,000 కళాశాలలు, 1400 విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తారు.ి క్లబ్‌లు తొలిసారిగా 2018లో సిస్టమిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్‌విఇఇపి) కార్యక్రమలో భాగంగా ఏర్పాటైనప్పటికీ ఇప్పుడు ఎన్నికల వ్యూహం దృష్టితో వాటిని సద్వినియోగం చేయాలన్నది ప్రభుత్వ ఎత్తుగడ. విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల సంఘం పాత్ర, విధులు, పనితీరుపై అవగాహన కల్పించడమే ఈ క్లబ్‌ల ఉద్దేశం. డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా ఈ క్లబ్‌లు చురుకుగా పనిచేస్తాయి. ఇదిలా ఉండగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించనున్నట్టు ప్రధాని ప్రకటించడం స్వాగతించదగిన పరిణామమే. ఒక కుటుంబం తమ పిల్లల విద్యపై చేసే మొత్తం ఖర్చులో ప్రైవేట్ కోచింగ్ ఖర్చు ప్రస్తుతం 16 శాతంగా ఉంది. 2018లో ఇది 12.5 శాతం మాత్రమే ఉండగా, హయ్యర్ సెకండరీ స్థాయికి చేరుకునే సమయానికి, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే కీలక దశలో ఈ ఖర్చు మొత్తం విద్యా బడ్జెట్‌లో దాదాపు నాలుగో వంతుకు చేరుతుంది. ాశ్రీంశీ =ఝ్రుస - జన్ జీ బాటలో జన్ అల్ఫా కోచింగ్ చవకగా అందుబాటు లోకి వచ్చినంత మాత్రాన పెద్దగా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే నాణ్యమైన ప్రొఫెషనల్ విద్య ఇప్పటికీ కొద్ది సంస్థలకే పరిమితమై ఉంది. ఉదాహరణకు ఈ ఏడాది వైద్య ప్రవేశ పరీక్షకు 20 లక్షలకు పైగా విద్యార్థులు హాజరైనప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో అందుబాటులో ఉన్న సుమారు 1.4 లక్షల సీట్లలో, టాప్ 50 కళాశాలల్లో ఉన్న సీట్లు 10,000 కంటే తక్కువే. ఇంజినీరింగ్ కళాశాలల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ విషయం లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 2025లో 1519 ఏళ్ల వయసున్న 100 మంది గ్రాడ్యుయేట్లలో కేవలం 26 మందికే రెగ్యులర్ జీతభత్యాల ఉద్యోగం దొరికింది. అందుకనే యువత ఉద్యోగంకోసం సిద్ధమయ్యే దశలోనూ, ఉద్యోగం పొందిన తర్వాత కూడా సమస్యగానే ఉంటోంది. అందువల్ల కేవలం ఉచిత కోచింగ్ వల్ల ఈ సమస్యలు పరిష్కారం అవుతాయా? గత మూడు సంవత్సరాల్లో ఉచిత కోచింగ్ లక్షంగా పెట్టుకున్న 10,500 మంది విద్యార్థుల్లో కేవలం 2790 మందినే (26 శాతం) కేంద్ర ప్రభుత్వం చేర్చుకోగలిగిందని ప్రభుత్వం యువతను బుజ్జగించడానికి చేసిన ప్రకటన అని తెలుస్తోంది.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున



మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# క్యాబినెట్‌లో మార్పులు అవసరం.. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ పెరగాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వేచ్ఛ ఇవ్వాలి.. గుత్తా సుఖేందర్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో క్యాబినెట్‌లో మార్పులు, షఫ్లింగ్ అవసరమని అభిప్రాయపడ్డారు. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే ప్రభుత్వంలో కొత్తతనం వస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలను తగ్గించాల్సిన అవసరం ఉందని గుత్తా పేర్కొన్నారు. పార్టీ లైన్ దాటే వారిపై చర్యలు తీసుకోకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీలో లీకేజీలను నియంత్రించి క్రమశిక్షణను కాపాడాలని సూచించారు. ఈ అంశాలను సరిదిద్దుకుంటే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాట్లాడుతూ, ఆయన యువకుడు, ఉత్సాహవంతుడని, ముఖ్యమంత్రిని స్వేచ్ఛగా పనిచేయనివ్వాలని గుత్తా అన్నారు. ఆయనకు ఎలాంటి ఆటంకాలు సృష్టించకుండా అందరూ సహకరించాలని, ముఖ్యమంత్రికి స్వేచ్ఛ ఉండటం అవసరమని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలపై కూడా గుత్తా పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న రూ.2 వేల పెన్షన్‌ను పెంచాలని, రైతు భరోసా కొనసాగించాలని, అయితే అర్హులైన వారికి మాత్రమే పథకాలు అందేలా చూడాలని అన్నారు. ఉచిత పథకాలను తగ్గించి, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దీ=ూ ప్రభుత్వ హయాంలో అమల్లో ఉన్న 22=ూ నిబంధనను రద్దు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. దీ=ూ, ూ=ూ అంశాలపై తాను గతంలో చేసిన సూచనలను పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.చిన్నారెడ్డి బహిరంగంగా మాట్లాడకుండా ఉంటే బాగుండేదని గుత్తా వ్యాఖ్యానించారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని, పాత పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలను కూడా తీసుకొచ్చిందని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో పెద్దగా అసంతృప్తి లేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేలా ప్రచారం చేయాలని సూచించారు.గుత్తా సుఖేందర్‌రెడ్డి గారి వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.







**నకిరేకల్**

నకిరేకల్ నియోజకవర్గంకు సెప్టెంబర్ 05వ తేదీన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తెలిపారుముఖ్యమంత్రి గారి పర్యటనలో భాగంగా నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం నకిరేకల్ పట్టణం మినీ స్టేడియంలో నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ ఉంటుంది , కాబట్టి ముఖ్యమంత్రి గారి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ పర్యటన నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని, ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా కీలక అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







**తుంగతుర్తి నియోజకవర్గం :**

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన బోడ మారియమ్మ గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నల్లగొండ రాములమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు.

# భూముల రీ సర్వేకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

### సాదా బైనమా భూముల సమస్యలను పరిష్కరిస్తాం

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి తొ సమస్యల పరిష్కారం

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :29 ( అన్వేషనేత్రం ):**

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత చేపట్టిన రీ సర్వేకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అక్టోబర్ చివరి నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ లో రెండో విడత సర్వే చేపట్టేందుకు సంసిద్ధం కావాలని చెప్పారు. దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నదని ,అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. భూములకు సంబంధించిన అంశాలన్నింటిని సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించినందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, తద్వారా రెవెన్యూ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా చూడాలన్నారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే మరియు గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మొదటి విడత సర్వే చేపట్టిన70 గ్రామాలలో సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సరిహద్దులు నిర్ధారించడం పై దృష్టి సారించాలని, కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లు ప్రత్యక్షంగా వీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని చెప్పారు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని నిర్ణయించిన తేదీ కంటే ముందే సర్వే పూర్తిచేసేలా చూడాలని ,భూముల సమస్యల పరిష్కారానికి ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలని కోరారు. అలాగే రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, చట్టానికి లోబడి వాటిని కూడా పరిష్కరించేందుకు సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సర్వే కోసం నియమించిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, విధులకు రాని వారిని అవసరమైతే తొలగించి వారి లైసెన్సు క్యాన్సల్ చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 సమస్యలను పరిష్కరించడంలో భాగంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేలా సమస్యలను సరిచేసేలా పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. 15 రోజుల్లో ఎల్ 3 సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 2 వ విడత ఇలాంటి సమస్యలు రాకుండా ఇండ్ల మంజూరు సమయంలోనే ఇబ్బందులు రాకుండా శాసనసభ్యులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు ఉత్తర్వులను ఆధారం చేసుకుని ఎక్కడైనా ఇందిరమ్మ ఇంటికి ఒక బిల్లు వచ్చి ఉండి తదుపరి బిల్లు రానట్లయితే సంబంధితులపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు పేదవాడికి అన్ని పన్నులు, రవాణాచార్జీలు కలుపుకొని 230 రూపాయలకే







సిమెంట్ బస్తా ఇచ్చే విధంగా సిమెంట్ కంపెనీలతో మాట్లాడి నిర్ణయించడం జరిగిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా వివిధ దశల్లో ఉన్న వాటిని గుర్తించి 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ మొదటి విడతలో చేపట్టిన అసంపూర్తిగా ఉన్నవి కూడా దసరా లోపు పూర్తి కావాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ కింద 500 గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు దగ్గరలో ఇసుక ఎక్కడ దొరికితే అక్కడ నుండి ఇచ్చేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో ఇంటి పట్టాలకు భూములను గుర్తించి ఇంకా పంపిణీ చేయని వాటిని వెంటనే జాబితా రూపొందించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో తప్పనిసరిగా మార్పులు కనిపించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఎక్కడ చేయకూడదని అన్నారు. భూములకు సంబంధించి 45 దరఖాస్తులు తన లాగిన్ లోనే ఎక్కువ రోజులు ఉంచుకోవడంపై యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు తహసిల్దార్ ను వివరణ కోరాలని మంత్రి ఆదేశించారు. రీ సర్వేకు సర్వేయర్ల సమస్య ఉన్న చోట అవసరమైతే పక్క మండలాల నుండి సర్దుబాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. సర్వే నిర్వహించిన రోజే ఆన్లైన్లో రికార్డులు అప్డేట్ చేయాలని చెప్పారు. సర్వే వల్ల రెవెన్యూ రికార్డుల పూర్తి ప్రక్షాళన కలుగుతుందని, దీనివల్ల 90 శాతం పైగానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఇల్లనేది ప్రతి పేదవాడికి ఎంతో ముఖ్యమని, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మిగిలిపోయిన, అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ఇండ్లను దసరా లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా అధికారులు చూడాలని కోరారు. ఎల్ 1, ఎల్ టు, ఎల్ త్రీ సమస్యలు పరిష్కరించాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తో కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ద్వారా పేదవారికి సంబంధించిన నిజమైన భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ శాలిగౌరారం మండలం మాదారం చెరువు శిఖం భూమి ఆక్రమణ, ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక సమస్యను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ సాదా బైనమాల సమస్యల పరిష్కారంలో లింక్ డాక్యుమెంట్లు అడుగుతున్నారని, అలాగే ఆర్ఓఎఫ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ముగ్గు పోసుకున్న వారికి ఇండ్లు ఇవ్వాలని కోరారు మరో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సాదా బైనామాల సమస్యలు పరిష్కారం కావడం లేదని, నక్ష మ్యాపులాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 3 సమస్యలను సరళికృతం చేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలని, అలాగే అటవీ ,అసైన్డ్ పట్టాల లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని, ఎల్ -3 సమస్యలు పరిష్కరించాలని కోరారు.సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ సిసిఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ లు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. సమీక్షలో భాగంగా రెవెన్యూ శాఖ మంత్రి సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల నుండి కొంతమంది తహసిల్దారులతో రీసర్వేపై సమీక్షిస్తూ సర్వే జరుగుతున్న తీరు, సమస్యలు, ప్రజల నుండి వస్తున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా సర్వే జరుగుతున్న గ్రామసభలకు హాజరుకావాలని ఆదేశించారు.నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, వారి జిల్లాలకు సంబంధించిన సమీక్షలో వారు తీసుకున్న చర్యలపై మంత్రులకు వివరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీలు, తహసిల్దారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గాదిగూడలో అన్నా బహుసాటే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

గాదిగూడ: మండల కేంద్రంలో అన్నా బహుసాటే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై అన్నా బహుసాటే చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అన్నా బహుసాటే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం వామన్, మాజీ అధ్యక్షుడు గేడాం పరుశరాం, ఉపాధ్యక్షుడు మందడి జాకు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షురాలు గీత, నాయకులు మాడావి భారత్, గేడాం షెడ్మ, కుంరం గంగారాం,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



# హనుమకొండలో రూ.40 లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

?ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్‌తో కలసి ప్రారంభోత్సవం
క్రీడారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత: ఎంపీ కడియం కావ్య
?(హనుమకొండ–
హనుమకొండ బాలసముద్రంలో ని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (ఖూూ) ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి శనివారం ఘనంగా ప్రారంభించారు.



?ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. క్రీడారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. స్విమ్మింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు.
?జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తమవంతు అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను స్థానిక క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.
?–– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ







నకిరేకల్ నియోజకవర్గం :-

నార్కెట్పల్లి మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన భీంరెడ్డి మల్లారెడ్డి గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





సూర్యాపేట

జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే మరియు హౌసింగ్ శాఖల సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, =ఉదీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో కలిసి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూ సర్వే, హౌసింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రెవెన్యూ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా అందేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా చెట్టుకు గోమయ రాఖీ

నల్గొండ,ఆగష్టు 29 (అన్వేషనేత్రం ప్రతినిధి)



: పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నల్గొండలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖ సమీపంలో పర్యావరణ ప్రేమికులు వినూత్నంగా రాఖీ కట్టారు. సురేష్ గుప్తా, లింగమూర్తి (లెక్చరర్), ఎడ్ల సైదులు (ఉపాధ్యాయుడు), నవీన్ రెడ్డి (సేంద్రియ కూరగాయల రైతు) కలిసి అక్కడి చెట్టుకు ఆవు పిడకలతో తయారు చేసిన రాఖీని కట్టారు. ఈ సందర్భంగా సురేష్ గుప్తా మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల క్రితం ఈ చెట్టును తొలగించేందుకు ప్రయత్నించగా, సగం వరకు నరికిన అనంతరం తాను అడ్డుకున్నానని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆ చెట్టు తిరిగి చిగురించి ప్రస్తుతం పెద్ద వృక్షంగా ఎదిగిందని తెలిపారు. చెట్లను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సురేష్ గుప్తాను ఈ సందర్భంగా అభినందించారు.

### ప్రితం గారి మాతృమూర్తి వసంతరాణి గారి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.



గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన నాగరిగారి ప్రితం గారి మాతృమూర్తి వసంతరాణి గారు కన్నుమూయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు వారి స్వగ్రామమైన మాసాన్‌పల్లిలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంతరాణి గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రితం గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వసంతరాణి గారి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన సానుభూతి, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

# బతుకునిచ్చే భాష తెలుగే

## నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నల్గొండ,ఆగస్టు 29 (అన్వేషనేత్రం ప్రతినిధి ):



ఆంగ్ల భాష జ్ఞానాన్ని అందిస్తే.. తెలుగు భాష బతుకునిస్తుందని విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యోగా గురువు మాదగాని శంకరయ్య అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు 164వ జయంతిని పురస్కరించుకుని శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకరయ్య మాట్లాడుతూ.. నేటి విద్యార్థుల్లో మాట్లాడే నైపుణ్యం బాగున్నప్పటికీ రాతలో అంతగా ప్రావీణ్యం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు నేలపై పుట్టి తెలుగు రాదని చెప్పడం బాధాకరమన్నారు. ఆంగ్ల భాషను కూడా ఆంగ్ల లిపిలోనే రాస్తున్నారని, ఈ అలవాటును విడనాడాలని సూచించారు. తెలుగు భాష మాధుర్యాన్ని వివరిస్తూ డా. పాకాల యశోదారెడ్డి, సామల సదాశివ, ఆచార్య సి. నారాయణరెడ్డి తదితరుల సంభాషణ శైలిలోని ప్రత్యేకతలను వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో తెలుగు విషయానికి అత్యధిక మార్కులు సాధించే విద్యార్థికి తన తండ్రి మాదగాని పెంటయ్య పేరిట బంగారు పతకం అందజేస్తామని ప్రకటించారు. తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కథా కార్యశాలలు, సాంస్కృతిక పోటీలకు తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని తెలిపారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తెలుగు భాషా విషయ నిపుణుడు డా. ఇడుకోజు శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తోందని, అయితే ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటున్నామో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. కఠిన పదజాలం, దీర్ఘ సమాసాలతో కూడిన తెలుగు భాషను, పాఠ్యపుస్తకాలను వ్యవహారిక భాషలోకి తీసుకురావడానికి గిడుగు రామమూర్తి పంతులు దశాబ్దాలపాటు పోరాడారని తెలిపారు. ఆయన పోరాట ఫలితంగానే నేడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు భాషా నైపుణ్యాలను సమర్థంగా అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ఆలపించిన తెలుగు పద్యాలు విద్యార్థులను అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, వైస్‌ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్, తెలుగు శాఖ అధ్యక్షుడు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు దండి అంజయ్య, వెంకటరెడ్డి, నాజియా, నస్రీన్, శ్రవణ్‌కుమార్, లింగస్వామి, వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మూడవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :29 ( అన్వేషనేత్రం ):



తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 హైదరాబాద్ బిసిసిఈ భవన్ లోనిర్వహించనున్న మూడవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు వృత్తిపరమైన హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని మాదిగ జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వల్దాస్ ప్రవీణ్,రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి మామిడి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు పల్లెటి నాగార్జున, కోశాధికారి కనుకు రవి, జిల్లా నాయకులు మామిడి శంకర్, దుర్గం బాలు, జాన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలం

## సూర్యాపేటలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి బిజెపి లాడాయి

## నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన డిగ్రీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :29 లి( అన్వేషనేత్రం ):





ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతన ఫీజుల బకాయి బిజెపి లడాయి నిరసన దీక్ష ను బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ నిరసన దీక్ష కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రంగరాజు రుక్మారావు, బొబ్బ భాగ్యరెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 40 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను సుమారు 15వేల కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించడం లేదని ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేక, అద్దెలు చెల్లించలేక, అనేక డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్,తదతర కళాశాలలు మూతపడే పరిస్థితులు దాపురించాయని, విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం కాలేజీలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులు, కళాశాలల మధ్య ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తోందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో స్కూటర్లు, మంగళసూత్రాలు, బంగారం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై హామీలు ఇచ్చి అవి నీటి మూటలుగా మిగిలాయని ఎద్దేవ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిన తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ధ్వజమెత్తారు. విద్యార్థులు, యువత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షకు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు పాదూరి కరుణ, తుక్కాని మన్మథ రెడ్డి, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు పృథ్వి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ భరత్ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంచర్ల నరసింహా రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగేంద్ర చారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బొజ్జ పరశురాం, ఎస్టి మోర్చా అధ్యక్షుడు సక్రు నాయక్, జిల్లా నాయకులు చల్లమల్ల నరసింహ, పాండురంగాచారి, కందుల రమేష్, మంజుల, కోడి లింగయ్య,దాసరి వెంకన్న,బాలాజీ నాయక్, యాదగిరి, కిరణ్, మంజుల,రవి నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు శాఖల సమీక్షా సమావేశంలో మంత్రులతోపాటు పాల్గొన్న బీర్ల అయిలయ్య గారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, హౌసింగ్ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వేకు సంబంధించిన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, సర్వేలు, రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ రికార్డుల సవరణ, పట్టాదారు పాస్‌బుక్‌లు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.



అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరారు. ఆలేరు నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, సాగునీరు, తాగునీరు, గృహ నిర్మాణం, రెవెన్యూ సమస్యలు వంటి ప్రజలకు సంబంధించిన ప్రధాన అంశాలను సమావేశంలో వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని బీర్ల అయిలయ్య గారు సూచించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11

డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది. కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# రవీంద్ర జడేజా సరికొత్త చరిత్ర..

శ్రీలంకతో గాలే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జడేజా, టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుతం ఐసీసీ పురుషుల టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా, మూడో రోజు ఆటలో లంక బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో శ్రీలంక టెస్ట్ కెప్టెన్ ధనంజయ డి సిల్వాను ఔట్ చేయడం ద్వారా జడేజా తన వికెట్ల ఖాతాను తెరిచాడు. అనంతరం మూడో సెషన్‌లో కేశర నువాంత వికెట్‌ను పడగొట్టి తన టెస్ట్ కెరీర్‌లో 350 వికెట్ల మైలురాయిని లాంఛనంగా అధిగమించాడు. 2012లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా, గాలేలో తన 90వ టెస్ట్ మ్యాచ్ ఆడుతూ ఈ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున 350 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన ఐదో బౌలర్‌గా జడేజా రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు (1990–2008 మధ్య 132 టెస్టులు). కుంబ్లే తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (537 వికెట్లు), కపిల్ దేవ్ (434 వికెట్లు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు) ఉన్నారు. ఇప్పుడు వారి సరసన జడేజా సగర్వంగా నిలిచాడు. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, ఆల్ రౌండర్‌గానూ జడేజా ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పాడు. టెస్టుల్లో 4,000 కంటే ఎక్కువ పరుగులు చేసి, 350కి పైగా వికెట్లు తీసిన ప్రపంచంలోనే నాలుగో క్రికెటర్‌గా, భారత్ తరఫున దిగ్గజం కపిల్ దేవ్ తర్వాత రెండో ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన దిగ్గజాల జాబితాలో.. కపిల్ దేవ్ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అతడు 131 టెస్టుల్లో 5,248 పరుగులు, 434 వికెట్లు సాధించాడు. ఇయాన్ బోథమ్ (ఇంగ్లాండ్).. 102 టెస్టుల్లో 5,200 పరుగులు, 383 వికెట్లు.. డేనియల్ వెట్టోరి (న్యూజిలాండ్).. 113 టెస్టుల్లో 4,531 పరుగులు, 362 వికెట్లు.. రవీంద్ర జడేజా (భారత్).. 90 టెస్టుల్లో 4,108 పరుగులు.. 350o వికెట్లు జూన్ 2026లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు ఎంపిక కాని జడేజా, లంకతో సిరీస్‌లో తిరిగి జట్టులోకి వచ్చి సత్తా చాటాడు. ఇప్పటివరకు 134 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 4,108 పరుగులు పూర్తి చేసిన జడేజా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 13 పరుగులు చేశాడు. తాజా ప్రదర్శనతో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు.



# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా

వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

## స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ


భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు.

ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.

# సినిమా విజయం చిత్ర పరిశ్రమలో అందరిది

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. 'ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి' అని పేర్కొన్నారు. ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. 'ఇరుముడి'లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు' అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.





# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్

## ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434